సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీజీవో నేతలు

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టీజీవో నేతలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నూతనంగా ఎన్నికైన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీవో) అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారిని కూడా కలిశారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ఆనంద్‌కుమార్‌ను సన్మానిస్తున్న కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్‌కుమార్ అన్నారు. కేయూలోని మ్యాథమెటిక్స్ విభాగ సెమినార్ హాల్‌లో 'ప్రభుత్వ పథకాలు-అవకాశాలు' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ స్కీమ్స్, సబ్సిడీ, అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ గురించి ఆనంద్‌కుమార్ వివరించారు. ఈ పథకం కింద గతంలో రూ.20 లక్షల ఆర్థికసాయం ఇచ్చేవారని, ప్రస్తుతం రూ.60 లక్షల వరకు పెంచే అవకాశాలు ఉన్నదన్నారు. స్కిల్ అండ్ కమ్యూనికేషన్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలనుకునే అభ్యర్థులకు నెలకు రూ.70 వేలు కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, విశాలమైన ప్రపంచంలో నైపుణ్యాలే ప్రధాన భూమిక వహిస్తాయన్నారు. మ్యాథమెటిక్స్ విభాగ ప్రొఫెసర్ తిరుమలాదేవి, సోమయ్య, మంద వీరస్వామి, పాలమాకుల కొమురయ్య, మబ్బు సత్యనారాయణ, అకులపల్లి మధు, మట్టెడ కుమార్, అంబాల కిరణ్, బైరపాక ప్రశాంత్, అరుణ్, కిరణ్, స్రవంతి, శ్యామల, శ్రావణి, మాధవి, సంధ్య, రాకేశ్, మధు, సునీత, అనిత పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

సంగెం, ఫిబ్రవరి 24 : మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ముజబుర్ రహమాన్ తెలిపారు. మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్‌లో 6నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రవేశాల గడువును ప్రభుత్వం పొడిగించిందని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ఫారాన్ని గవిచర్ల మోడల్ స్కూల్‌లో అందజేయాలని తెలిపారు.

కృష్ణాకాలనీ హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి సైన్స్ పరీక్షలు



పరీక్షా కేంద్రాన్ని సందర్శిస్తున్న సభ్యులు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 24: జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ ఫోరమ్ సభ్యులు శనివారం కృష్ణాకాలనీ హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఇందులో విద్యార్థులు గౌతమ్, విష్ణువర్ధన్‌సింగ్, సిరిచందన, తేజశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కార్యక్రమంలో హెచ్ఎం గంప అశోక్‌కుమార్, సైన్స్ ఫోరమ్స్ సభ్యులు కుందూరు సందీప్‌కుమార్, చల్లా కృష్ణారెడ్డి, ఇనుగాల కవిత, గోగుల దయాకర్‌రెడ్డి, వోడవల్లి మమత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

WANTED

★ Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.**
NTW-000

★ Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.**
NTW-5693

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

HOUSE FOR SALE

★ Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-323208

B.SC NURSING ADMISSIONS

★ B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.**
NTW-0353

PLOT FOR SALE

★ ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవీణ్ **9581478475**
NTW-323017

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

ప్లాట్లు కొనబడును

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

లీజుకు ఇవ్వబడును

★ నర్సంపేటలోని మల్లపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574.
NTW-322986

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జనం నుంచి వనం చేరిన తల్లులు

- ఘనంగా సమ్మక్క, సారలమ్మ వనప్రవేశం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- ముగిసిన మినీ మేడారం జాతరలు

ఆత్మకూరు : అగ్రంపహాడ్‌లో తల్లుల గద్దెల వద్ద భక్తులు.. సమ్మక్క, సారలమ్మను వనానికి తీసుకెళ్తున్న పూజారులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 24 : వరంగల్, హనుమకొండలోని మినీ మేడారం జాతరలు ముగిశాయి. శనివారం రాత్రి తల్లులు వనప్రవేశం చేశారు. అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ తల్లులను సంప్రదాయ పద్ధతిలో ప్రధాన పూజారులు గోనెల సారంగపాణి, గోనెల వెంకన్న, గుల్లపల్లి సాంబరావు, గోనెల రవీందర్, సహాయ పూజారులు ఉడుతనబోయిన గోవర్ధన్, రేగుల సునీత డప్పు చప్పళ్లు, శివసత్తుల పూనకాల నడుమ వన ప్రవేశం చేయించారు. కాగా, భక్తులు శనివారం రోజు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 25లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని అధికారులు అంచనా వేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ శీలం రమేశ్ పాల్గొన్నారు.

నడికూడ : కంఠాత్మకూర్‌లో వనప్రవేశం చేస్తున్న సమ్మక్క-సారలమ్మ

పులిగిల్ల, కంఠాత్మకూరులో..

నడికూడ : మండలంలోని పులిగిల్ల, కంఠాత్మకూర్ గ్రామాల్లో డప్పు చప్పుళ్లతో పూజారులు , భక్తులు వన దేవతలను తిరిగి వన ప్రవేశం చేయించారు. మూడు రోజులుగా వందలాది భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జాతర కమిటీ బాధ్యులు రాయిడి రాజిరెడ్డి పాల్గొన్నారు.

జోగంపల్లిలో..

శాయంపేట : మండలంలోని జోగంపల్లి జాతర ముగిసింది. తల్లులిద్దరూ వన ప్రవేశం చేశారు. అనంతరం జాతరలో హుండీలను లెక్కించారు. మొత్తం రూ.34 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతర చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి, కోశాధికారి అమ్మ అశోక్, పల్నాటి జలంధర్, కడవెండి పరిపూర్ణ చారి, చంద్రారెడ్డి, నరసయ్య పాల్గొన్నారు.

ములుకనూరు, కొత్తకొండలో..

భీమదేవరపల్లి: ములుకనూరు, కొత్తకొండలో కోయపూజారులు డప్పుచప్పుళ్ల మధ్య తల్లులను వనంలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్లు మాడుగుల వీరస్వామి, పూదరి రవీందర్, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, అప్పని పద్మ, యాటపోలు రాజమణి, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, వీరన్ననాయక్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో చైన్ స్నాచింగ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : ఒంటరిగా వెళ్తున్న మహిళను టైం అడిగి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును చోరీ చేసిన ఘటన కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. భీమారానికి చెందిన గునిగంటి పద్మ చింతగట్టు ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలోని కస్తూర్బా పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్నది. శుక్రవారం వంట చేసి ఇంటికి వస్తుండగా కెనాల్‌కు సమీపంలో సుమారు 25-30 సంవత్సరాల వయసు ఉన్న యువకుడు ఆమె వద్దకు వచ్చి టైమ్ ఎంత అవుతున్నదని అడిగాడు. టైమ్ చెబుతుండగా ఆమె మెడలోని సుమారు రూ.1.50 లక్షల విలువైన 3 తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోయాడు. ఈ క్రమంలో పక్కన ఉన్న పొలాల్లో సదరు వ్యక్తి పడిపోగా, అక్కడే చెప్పులను వదలివెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

ఒకరిపై అట్రాసిటీ కేసు

శాయంపేట, ఫిబ్రవరి 24 : కులం పేరుతో దూషించిన ఒకరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ శనివారం తెలిపారు. శాయంపేటకు చెందిన మారపల్లి సుమన్‌కు హనుమకొండ గోపాలపురంలో స్థలం ఉంది. దాన్ని కొత్తగట్టు సింగారానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డికి రూ.17 లక్షలకు గత ఆగస్టులో విక్రయించాడు. భూమిని అమ్మిన సమయంలో సుమన్‌కు శ్రీనివాస్‌రెడ్డి రూ.11లక్షలు ఇచ్చాడు. మిగతా రూ.6లక్షలకు నెల గడువు విధించాడు. గడువు ముగిసినా డబ్బులు ఇవ్వకుండా దాటవేస్తున్నాడు. అయితే, ఈ నెల 7న డబ్బుల కోసం సుమన్ ఫోన్ చేయగా.. శ్రీనివాస్‌రెడ్డి కులం పేరుతో దూషించి, చంపుతానని బెదిరించాడు. శనివారం సుమన్ ఫిర్యాదు మేరకు శ్రీనివాసరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

కుటుంబ సభ్యులకు మహిళ అప్పగింత

కరీమాబాద్, ఫిబ్రవరి 24: ఇంట్లో గొడవ పడి వెళ్లిపోయిన మహిళ, బాలుడిని మిల్స్‌కాలనీ పోలీసులు శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి కథనం ప్రకారం.. లేబర్‌కాలనీకి చెందిన బలత కల్పన ఈ నెల 22న ఇంట్లో గొడవ పడి తన కొడుకును తీసుకొని వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. శనివారం కాజీపేటలో ఆమెను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఎస్ఆర్ఆర్ తోటలో చోరీ

కరీమబాద్, ఫిబ్రవరి 24 : ఎస్ఆర్ఆర్‌తోటలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు కుమార్ కథనం ప్రకారం.. కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి మేడారం జాతరకు వెళ్లాడు. తిరిగి శనివారం ఇంటికి చేరుకోగా, తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కరీమాబాద్, ఫిబ్రవరి 24: చింతల్‌బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై దూకి ఓ వ్యక్తి శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికుల సహకారంతో సిబ్బంది క్రాంతికుమార్, సుజన్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అతడు పాపయ్యపేట చమన్‌కు చెందిన రబ్బానిగా గుర్తించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

వరంగల్, ఫిబ్రవరి 24 : మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం ఉన్న వేతనాలపై రూ.1000 పెంచాలని సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు సింగారపు బాబు, జన్ను ప్రకాశ్ నేతృత్వంలో శనివారం అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్‌కు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని కార్మికులకు రూ.వెయ్యి పెంచారని తెలిపారు. కార్మిక సంఘం నాయకులు అరీఫ్, మధు ఉన్నారు.

జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 24: మేడారం వెళ్లే భక్తులకు ములుగురోడ్డు నుంచి వెళ్తున్న భక్తులకు జ్యూట్ బ్యాగ్స్‌ను మట్టెవాడ సీఐ తుమ్మ గోపి శనివారం పంపిణీ చేశారు. హనుమకొండ కొత్తూరు జెండా ప్రాంతానికి చెందిన బంటి కీర్తి కిరణ్ సమకూర్చిన వేలాది బ్యాగులను అందజేశారు. జాతరలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా ఈ బ్యాగులు ఎంతగానో ఉపయోగపడతాయని సీఐ తెలిపారు.

కల్యాణం.. కమనీయం

- ఘనంగా సన్నూరు బ్రహ్మోత్సవాలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎర్రబెల్లి దంపతులు

స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు

రాయపర్తి, ఫిబ్రవరి 24 : మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో(సన్నూరు) స్వామి వారి వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సన్నూరు వెంకన్న కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి, ఆలయ అనువంశిక పూజారులు, ఉత్సవ కమిటీ సారథ్యంలో శ్రీదేవి, భూదేవితో శ్రీవారి కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కమనీయంగా జరిపించారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు-ఉషా దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో వెంకటేశ్వరపల్లి, సన్నూరు, జయరాంతండా(ఎస్), బాలునాయక్ తండాతోపాలు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున్న హాజరై కావడంతో గోవింద నామస్మరణల మార్మోగింది.

ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ శనివారం విడుదల చేశారు. కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల ముసాయిదా జాబితా, సీడీలను అందజేశారు. అనంతం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితాను తహసీల్, ఆర్డీవో కార్యాలయాలు, సంబంధిత పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే మార్చి 14వ తేదీ వరకు ఏఈఆర్వోలకు అందజేయాలన్నారు. అభ్యంతరాలను మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4న తుది జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. జిల్లాలోని 11 మండలాల పరిధిలో 99 పోలింగ్ స్టేషన్లను గుర్తించామని, ఇప్పటివరకు 39,167 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు నేహాల్, రజినీకాంత్, మణి, లక్ష్మణ్, జైపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్ పాల్గొన్నారు.

వరంగల్‌లో ఓటరు జాబితా ప్రదర్శన

పోచమ్మమైదాన్ : పట్టభద్రుల ఓటరు జాబితాను వరంగల్ కలెక్టరేట్‌లో విడుదల చేశారు. వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జీ సుధారాణి, ఆర్డీవో కృష్ణవేణి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండీ నిహాల్, రజినీకాంత్, ఎం మణి, లక్ష్మణ్, బాకం హరిశంకర్ పాల్గొన్నారు.

రేపు వడ్డేపల్లి ఆర్వోబీ ప్రారంభం

జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వడ్డేపల్లి ఆర్వోబీ

కాజీపేట, ఫిబ్రవరి 24: కాజీపేట- హసన్‌పర్తి రోడ్డు రైల్వేస్టేషన్ల మధ్యలో నూతనంగా నిర్మించిన ఆర్వోబీని ఈ నెల 26న ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. గ్రేటర్ పరిధిలోని వడ్డేపల్లి- ఉనికిచర్ల మధ్య ఉన్న ఒకటో నంబర్ రైల్వే గేట్ మీదుగా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీ పసునూరి దయాకర్ రైల్వే బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రైల్వే శాఖ అమృత్ పథకంలో భాగంగా రూ.30 కోట్లతో ఆర్వోబీ నిర్మించింది. కాగా, సోమవారం ఉదయం 10:30 గంటలకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమక్షంలో ప్రధాని మోదీ వడ్డేపల్లి ఆర్వోబీని ఢిల్లీలోని రైల్వే మంత్రిత్వ శాఖ కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నారు. ఆర్వోబీ ప్రారంభానికి సికింద్రాబాద్ సీఈ మధు, సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్, సీనియర్ డీఈఈ ప్రశాంత్ కృష్ణ సాయి హాజరుకానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డిగ్రీ పూర్తిచేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు హనుమకొండలోని ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్ తెలిపారు. రూ.3లక్షల లోపు ఆదాయం ఉన్న అభ్యర్థులు 6వ తేదీ వరకు www.tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మార్చి 10న ఆర్ట్స్ కాలేజీలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన వారికి మార్చి 18 నుంచి ఆగస్టు 17 వరకు వడ్డేపల్లి ఆర్టీసీ కాలనీలోని స్టడీ సర్కిల్‌లో తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో శిక్షణ పొందిన వారు అనర్హులని, సమాచారం కోసం 95428 34507 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో..

హనుమకొండ చౌరస్తా : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్, రామాంతపూర్‌లో 1వ తరగతి(డే స్కాలర్) ప్రవేశాల కోసం జిల్లాలోని ఎస్సీ బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. 1-6-2017 నుంచి 31-5-2018 మధ్య జన్మించిన వారు అర్హత సర్టిఫికెట్లతో మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహణ
- మొదటి సంవత్సరంలో 6,164 మంది
- రెండో సంవత్సరంలో 6,456 మంది
- వరంగల్ జిల్లాలో 26 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- డీఐఈవో కాక మాధవరావు

మాట్లాడుతున్న డీఐఈవో మాధవరావు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 24 : జిల్లాలో ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు జరుగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు డీఐఈవో కాక మాధవరావు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 19 ప్రభుత్వ, ఏడు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రథమ సంవత్సరంలో 6,164 మంది, ద్వితీయ సంవత్సరంలో 6,456 మంది హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాలను గుర్తించడం, విద్యార్థుల కేటాయింపుతోపాటు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్స్ నియామకం వంటివి పూర్తి చేసి పరీక్షల నిర్వహణపై వారికి అవగాహన కల్పించామన్నారు.

ముందుగానే సెంటర్లకు చేరుకోవాలి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని, నిమిషం ఆలస్యమైనా సెంటర్‌లోకి అనుమతి లేదని మాధవరావు అన్నారు. దూర ప్రాంతాల నుంచి పరీక్ష రాసే విద్యార్థులు ముందుగానే సెంటర్లకు చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలల్లో వందశాతం సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం చేశామన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా వరంగల్ జిల్లాలో పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామని, డెక్ మెంబర్లుగా జితేందర్‌రెడ్డి, కే శ్రీధర్ పర్యవేక్షించనున్నట్లు మాధవరావు వెల్లడించారు.

మార్చి 28న కేయూ 39వ అకడమిక్ సెనేట్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : కేయూ 39వ అకడమిక్ సెనేట్ సమావేశం మార్చి 28న నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 2022-23 వార్షిక ఖాతాలు, 2023-24 సవరించిన వార్షిక అంచనాలు, 2024-25 వార్షిక బడ్జెట్ అంచనాలు, 2023-24 స్టాండింగ్ కమిటీ, వివిధ సమావేశాల మినిట్స్, 2022-23 వార్షిక నివేదికలు, ఇతర అంశాలు ఎజెండాలో చర్చిస్తారని పేర్కొన్నారు.

కేడీసీలో గెస్ట్ లెక్చరర్ కోసం ఇంటర్వ్యూ

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 24 : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్ విభాగంలో గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కోసం 27న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు నెట్, సెట్, స్లెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్‌తో హాజరుకావాలని, ఇతర వివరాలకు 99894 73726 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజలకు మెరుగైన రవాణా స